మల్యాల: మండల కేంద్రంలోని ఎన్ఎస్వీ పాఠశాలలో ఉపాధ్యాయులను సత్కరిస్తున్న అల్ఫోర్ విద్యా సంస్థల అధినేత నరేందర్‌రెడ్డి

మెట్‌పల్లి: ఉపాధ్యాయులను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

మల్లాపూర్: మొగిలిపేట ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

- డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు నివాళులర్పించిన ఉపాధ్యాయులు
- ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించిన విద్యార్థులు

జగిత్యాల/జగిత్యాల రూరల్/సారంగాపూర్/రాయికల్/ధర్మపురి/మెట్‌పల్లి/మల్లాపూర్/మల్యాల/కొడిమ్యాల/కోరుట్ల/కోరుట్ల రూరల్ /పెగడపల్లి/వెల్గటూర్/కథలాపూర్, సెప్టెంబర్ 5: జిల్లాలోని విద్యా సంస్థల్లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని గురువారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కాగా, జిల్లా కేంద్రంలోని నవ్య బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థులే అధ్యాపకులుగా వ్యవహరించి, తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేశ్, ప్రిన్సిపాల్ గాలిపెల్లి ఈశ్వర్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు. శివవీధి, కృష్ణానగర్, విద్యానగర్‌లోని అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో గురుపూజోత్సవం నిర్వహించగా, విద్యాసంస్థల అధినేత డాక్టర్ వీ నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక జ్యోతి హైస్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని డైరెక్టర్ బియ్యాల హరిచరణ్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు, ఉపాధ్యాయుల గొప్పతనం తెలిపే నాటికలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్ రావు, మౌనికారావు, అజిత, రజిత, తదితరులు పాల్గొన్నారు. జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను

ధర్మపురి: ఉపాధ్యాయులను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

విద్యార్థులు సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సింగు సత్తయ్య, ఉపాధ్యాయులు భూపతిరావు, సరోజ, అనిత, రజినీకర్ రెడ్డి, రాజేందర్, మహ్మద్ ఫక్రొద్దీన్, కోటేశ్వర్ రావు, విద్యార్థులు పాల్గొన్నారు. సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లోని పాఠశాలల్లో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీర్‌పూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థిని లక్ష్మికి ప్రధానోపాధ్యాయుడు సంగనబట్ల నర్సింహమూర్తి నగదు ప్రోత్సాహకం అందజేశారు. ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. రాయికల్ మండలం ఇటిక్యాల మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ మోహన్ ఉపాధ్యాయులతో కలిసి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేశారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువాలతో సత్కరించారు. ధర్మపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు శీలం రాజేశ్, ప్రసాద్, శ్రీనివాసరావు, దాసరి భీమన్న, రాజేశం, అనూష, సతీశ్, శ్రీకాంత్, రాపర్తి విజయలక్ష్మిని శాలువాలు, పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు రాపర్తి నర్సయ్య, రమేశ్, రామకృష్ణ, జక్కు రవీందర్, ఇనుగంటి వినోద్‌రావు, వెంకటేశ్వరరావు, రంగ శంకరయ్య, హరినాథ్, మురికి శ్రీనివాస్, శ్యామ్, శ్రీహరి, వెంకటేశ్వర్లు, రామన్న తదితరులు పాల్గొన్నారు. మెట్‌పల్లి పట్టణంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. స్థానిక జ్ఞానోదయ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో ప్రతిభ చూపిన ఇద్దరు విద్యార్థులను కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఆశిష్‌డోక్ శాలువాలతో సత్కరించి, అభినందనలు తెలిపారు. కార్యక్రమాల్లో లయన్స్ క్లబ్ సభ్యులు ఐలాపూర్ శ్రీనివాస్, గుండా రాకేశ్, నాంపల్లి వేణుగోపాల్, గడ్డం శంకర్‌రెడ్డి, వడ్డెపల్లి శ్రీనివాస్, వెల్ముల శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు. మల్లాపూర్ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బహుమతులు అందజేశారు. మల్యాలలోని ఎన్ఎస్వీ పాఠశాలలో గురుపూజోత్సవం నిర్వహించారు. ఉపాధ్యాయులను అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్‌రెడ్డి సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు. కొడిమ్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన వేడుకల్లో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ చెలిమల జయపాల్‌రెడ్డి, అధ్యాపకులు ప్రమోద్, బాలకృష్ణ రెడ్డి, జయశీల, అనిల్, నర్సయ్య, సుమన్, భాస్కర్, ప్రవీణ్, దీక్షిత తదితరులు పాల్గొన్నారు. పెగడపల్లి మండలం నంచర్ల ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం సుబ్బారావు నేతృత్వంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో విద్యార్థులే

సారంగాపూర్: పదో తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థికి నగదు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయుడు

ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహించి, ప్రతిభ చూపిన విద్యార్థులకు పాఠశాల నిర్వాహకులు బహుమతులు అందజేశారు. పట్టణంలో అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు కటుకం రాజేంద్రప్రసాద్, గోనె శ్రీహరి, మల్లికార్జున్, క్యాతం ప్రసాద్, ఉపాధ్యాయులు సురేందర్, ధరందీప్, సుధాకర్, రమేశ్ పాల్గొన్నారు. వెల్గటూర్, ఎండపల్లి మండలాల్లోని పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. కథలాపూర్ మండలం చింతకుంట, దూలూర్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువాలతో సన్మానించారు. హెచ్ఎంలు సుధాకర్, వేణుగోపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కోరుట్ల మండలం అయిలాపూర్‌లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. యూసుఫ్‌నగర్‌లో మాజీ సర్పంచ్ తుక్కారాంగౌడ్, పైడిమడుగులో విద్యార్థులు ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో లయన్స్‌క్లబ్ సభ్యులు రాజనర్సయ్యగౌడ్, గంగాధర్‌గౌడ్, రాజలింగంగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ అంజిరెడ్డి ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సారంగాపూర్, సెప్టెంబర్ 5: సారంగాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన కొంకె వేణును గురువారం కళాశాలలో మాజీ వైస్ ఎంపీపీ కోండ్ర రాంచందర్ రెడ్డి, అధ్యాపకులు శాలువాలతో సన్మానించారు. అలాగే, ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిని మాజీ వైస్ ఎంపీపీ కోండ్ర రాంచందర్ రెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేశ్‌బాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెగడపల్లి: సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

జగిత్యాల: నృత్యం చేస్తున్న విద్యార్థినులు

కోరుట్ల: ఉపాధ్యాయులను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

జగిత్యాల/రూరల్, సెప్టెంబర్ 5: జగిత్యాల 132/33 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని లింగంపేట్, అంతర్గాం, ఒడ్డెరకాలనీ, అంబారిపేట, హస్నాబాద్, చర్లపల్లి, చల్‌గల్, మోరపల్లి, తాటిపల్లి గ్రామాలకు శుక్రవారం ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ దొంతి శ్రీధర్ తెలిపారు. అలాగే, జగిత్యాల టౌన్-2 ఫీడర్ పరిధిలోని పాత బస్టాండ్, విద్యానగర్, ఎస్‌కేఎన్ ఆర్ డిగ్రీ కళాశాల రోడ్డు, రాజీవ్ చౌక్, ధర్మపురి బైపాస్ రోడ్, గాయత్రి ఆలయ ప్రాంతం, గొల్లపల్లి రోడ్, తాతమ్మ గుడి ప్రాంతం, విజయపురి, దయాల్‌నగర్, బైపాస్ రోడ్డు, సీతారాంనగర్ కాలనీ, శంకులపల్లి, బీరయ్య గుడి ప్రాంతం, కొత్తవాడ, హనుమాన్ వాడ, గంజ్ స్ట్రీట్, టవర్ సర్కిల్, ఖాజీపురా, గాలా ప్రాంతం, ఉస్మాన్‌పుర, హజారీ వీధి, సుతారిపేట్, వంజరివాడ, లడ్డు ఖాజా చౌరస్తా, శివ వీధి, పాత బస్టాండ్, అన్నపూర్ణ చౌరస్తా, విద్యానగర్, మిషన్ కాంపౌండ్, బ్రాహ్మణ వాడ, ప్రభుత్వ దవాఖాన, తహసీల్ చౌరస్తా, తిప్పన్నపేట్, గోపాల్‌రావుపేట, పెర్కపల్లి గ్రామాలకు ఉదయం 9 నుంచి 11.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఏఈ సంతోష్ కుమార్ తెలిపారు. అలాగే, లక్ష్మీపూర్ సబ్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీపూర్, జాబితాపూర్, ధర్మారం, తిమ్మాపూర్ గ్రామాలకు ఉదయం 10.30 నుంచి 12.00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

సారంగాపూర్, సెప్టెంబర్ 5: సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈలు సతీశ్, శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

విద్యార్థులను కళాశాలకు పంపించాలి

విద్యార్థి తల్లితో మాట్లాడుతున్న అధ్యాపకులు

రాయికల్, సెప్టెంబర్ 5: తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా కళాశాలకు పంపించాలని రాయికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్ సూచించారు. రాయికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హాజరు శాతం తక్కువగా ఉన్న విద్యార్థుల ఇండ్లకు గురువారం అధ్యాపకులు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడారు. పిల్లలను క్రమం తప్పకుండా కళాశాలకు పంపించాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాస్, రవీందర్, ఎండీ రహీం, శ్రీనివాస్, రాజమౌళి, దేవేందర్, మనోహర్ రెడ్డి, రాజేశ్వర్, గంగాధర్, రాజేంద్రప్రసాద్, వెంకట్‌నర్సయ్య, రజిత, ఉషారాణి, రాజగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

కోరుట్ల: పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్న సీడీపీవో మణెమ్మ

కోరుట్ల, సెప్టెంబర్ 5: పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని ఐసీడీఎస్ సీడీపీవో మణెమ్మ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని గోవిందగిరికాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సీడీపీవో మణెమ్మ మాట్లాడుతూ, ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాలతో కూడిన ఆహార పదార్థాలు అందిస్తున్నదని చెప్పారు. పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ హేమలత, అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మి, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 5: పోషణ మాసం సందర్భంగా జగిత్యాల పట్టణంలోని గాంధీనగర్ అర్బన్ హెల్త్ సెంటర్, గాంధీనగర్, అమీనాబాద్ అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో గురువారం సీడీపీవో మమత ఆధ్వర్యంలో గృహసందర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లల ఇండ్లకు వెళ్లి పోషకాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు జ్యోతి, హరిప్రియ, ఏఎన్ఎం రాధ, ఆశ కార్యకర్త సునీత, తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో సౌకర్యాలు కల్పించాలని వినతి

మల్యాల, సెప్టెంబర్ 5: మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పాటు మందులు అందుబాటులో లేవని ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్ గురువారం జిల్లా వైద్యాధికారి షమీయొద్దీన్‌కు వినతి పత్రం అందజేశారు. రెండు రోజుల్లో మందులు సరఫరా చేయడంతో పాటు సిబ్బంది పనితీరుపై సైతం సమీక్ష నిర్వహిస్తామన్నారు.

కల్లూరు వంతెనకు మరమ్మతులు

కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 5: భారీ వర్షాలకు కల్లూరు గ్రామ శివారులోని వంతెన దెబ్బతినడంతో రాకపోకలు నిలిచిపోయాయి. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు బ్రిడ్జిని పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడగా, గురువారం మరమ్మతులు చేపట్టారు.

జిల్లా ప్రధాన కార్యదర్శిగా సాయిరామ్ చారి

మల్లాపూర్, సెప్టెంబర్ 5: విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రేగుంట గ్రామానికి చెందిన రాజోజి సాయిరామ్ చారి నియమితులయ్యారు. ఈ మేరకు విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ వ్యవస్థాపకుడు విశ్వనాథుల పుష్పగిరి నియామక ఉత్తర్వులను గురువారం జారీ చేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

మల్లాపూర్, సెప్టెంబర్ 5: మండలంలోని వేంపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కలాలి నవీన ఇటీవల మృతి చెందింది. కాగా, బాధిత కుటుంబ సభ్యులకు గ్రామానికి చెందిన గల్ఫ్ సేవా సమితి ఆధ్వర్యంలో రూ. 11 వేల నగదు గురువారం అందజేశారు. కార్యక్రమంలో గల్ఫ్ సేవా సమితి సభ్యులు పెనుకుల అశోక్, నిగ అభిషేక్, రొడ్డ వంశీ, ఆరెల్లి మహేశ్, సతీశ్, రఘుపతిరెడ్డి, వెంకటి, నవీన్, శ్రీమన్, నారాయణగౌడ్ పాల్గొన్నారు.

నేడు గణేశ్ మండపాల నిర్వాహకులతో సమావేశం

సారంగాపూర్, సెప్టెంబర్ 5: సారంగాపూర్, బీర్‌పూర్ పోలీస్ స్టేషన్ల ఆవరణలో ఆయా మండలాల్లోని గణేశ్ మండపాల నిర్వాహకులతో శుక్రవారం ఉదయం 9 గంటలకు జగిత్యాల రూరల్ సీఐ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎస్ఐలు దత్తాద్రి, కుమారస్వామి గురువారం తెలిపారు. గణేశ్ మండపాల నిర్వాహకులు హాజరుకావాలని కోరారు.

పద్మశాలీ సంఘ కార్యవర్గం ప్రమాణ స్వీకారం

కోరుట్ల, సెప్టెంబర్ 5: పట్టణ పద్మశాలీ కులోన్నతి సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవాన్ని పద్మశాలీ కులోన్నతి సంఘ భవనంలో గురువారం నిర్వహించారు. అధ్యక్షుడిగా గుంటుక ప్రసాద్, ఉపాధ్యక్షుడిగా కటుకం వినయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా బండ్ల రవికుమార్, సహాయ కార్యదర్శిగా గోసికొండ కుమారస్వామి, కోశాధికారిగా అందె రాజ్‌కుమార్, కార్యవర్గ సభ్యులుగా గాజుల మధు, నల్ల ప్రశాంత్, చెన్న శ్రీనివాస్, అంగరి రామకృష్ణ, ఎక్కల్‌దేవి రాంచందర్, పడాల గణేశ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఇక్కడ సంఘం నాయకులు రుద్ర శ్రీనివాస్, జిల్లా ధనుంజయ్, ముల్క ప్రసాద్, గంగాధర్, విశ్వనాథం, శంకర్ తదితరులున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOT FOR SALE

★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్ముబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331758

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

నవరాత్రోత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

ఇబ్రహీంపట్నం: మాట్లాడుతున్న డీఎస్పీ ఉమామహేశ్వరరావు

మెట్‌పల్లి, సెప్టెంబర్ 5: గణేశ్ నవరాత్రోత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మెట్‌పల్లి డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు సూచించారు. మెట్‌పల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో గురువారం ఆయన గణేశ్ మండపాల నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేశారు. గణేశ్ నవరాత్రోత్సవాలకు సంబంధించి సలహాలు, సూచనలు వివరించారు. డీజే ఏర్పాటుకు అనుమతి లేదని, మండపాల నిర్వాహకులు ఆన్‌లైన్‌లో అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులకు సహకరించాలన్నారు. సమావేశంలో సీఐ నిరంజన్‌రెడ్డి, ఎస్ఐలు చిరంజీవి, రాజు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 5: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో మండల పరిధిలోని వినాయక మండపాల నిర్వాహకులతో డీఎస్పీ ఉమామహేశ్వరరావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రశాంత వాతావరణంలో వినాయక నవరాత్రోత్సవాలను జరుపుకోవాలని సూచించారు. సమావేశంలో సీఐ నిరంజన్‌రెడ్డి, ఎస్ఐ అనిల్, మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

ధర్మపురి, సెప్టెంబర్ 5: గణేశ్ నవరాత్రోత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని డీఎస్పీ రఘుచందర్ సూచించారు. పట్టణంలోని ఎస్‌హెచ్ గార్డెన్స్‌లో గురువారం ఆయన గణేశ్ మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, మండపాలకు విద్యుత్ అధికారుల అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలన్నారు. సమావేశంలో సీఐ రాంనర్సింహారెడ్డి, ఎస్ఐ మహేశ్, మున్సిపల్ చైర్‌పర్సన్ సత్తెమ్మ తదితరులు పాల్గొన్నారు.

మల్యాల, సెప్టెంబర్ 5: మల్యాల పోలీస్ స్టేషన్‌లో మండలంలోని గణేశ్ మండపాల నిర్వాహకులతో సీఐ నీలం రవి సమావేశం నిర్వహించారు. సమావేశంలో మల్యాల ఎస్ఐ నరేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

వెల్గటూర్, సెప్టెంబర్ 5: గణేశ్ నవరాత్రోత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని సీఐ రాంనర్సింహారెడ్డి సూచించారు. వెల్గటూర్ పోలీస్ స్టేషన్‌లో గురువారం వెల్గటూర్, ఎండపల్లి మండలాల్లోని గణేశ్ మండపాల నిర్వాహకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్ఐ రాపల్లి ఉమాసాగర్, మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

ఆర్థికాభివృద్ధి కోసమే మహిళా శక్తి యూనిట్లు

క్యాంటీన్‌ను పరిశీలించి వివరాలు తెలుసుకుంటున్న ఏపీడీ

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 5: మహిళా సంఘాల సభ్యుల ఆర్థికాభివృద్ధి కోసం మహిళా శక్తి యూనిట్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఐకేపీ ఏపీడీ చరణ్‌దాస్ తెలిపారు. జగిత్యాల అర్బన్ మండలం మోతె గ్రామానికి చెందిన మహిళా సంఘాల సభ్యులు జగిత్యాలలో ఏర్పాటు చేసిన స్వయం ఉపాధి యూనిట్లను గురువారం ఆయన పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే, గ్రామంలో ఏర్పాటు చేసిన నాటుకోళ్ల పెంపకం, మదర్ యూనిట్లను పరిశీలించారు. కార్యక్రమంలో డీపీఎంలు విజయలక్ష్మి, మల్లేశ్, వెంకటేశ్, వనజ, ఏపీఎం గంగాధర్, సీసీలు విద్యాసాగర్, గంగారం, శ్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ సాహిత్య, సమాఖ్య అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

సప్లిమెంటరీ బిల్లులు విడుదల చేయాలి

మల్లాపూర్, సెప్టెంబర్ 5: 2023-24 విద్యా సంవత్సరం మే నెలలో జిల్లాలో నిర్వహించిన ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించి సీఎస్, డీవో, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, ఎగ్జామినర్స్, తదితర సిబ్బందికి సప్లిమెంటరీ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్ అసోసియేషన్ 711 యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నంచర్ల రాజేశ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పరీక్షలు జరిగి మూడు నెలలు గడుస్తున్నప్పటికీ బిల్లులు రాకపోవడంతో అధ్యాపకులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. అధ్యాపకులు శ్రీనివాస్, రాజేందర్, నరేశ్, సంతోష్, రజినీ, రజిత పాల్గొన్నారు.

ధర్మపురి మార్కెట్ కమిటీ నియామకం

ధర్మపురి, సెప్టెంబర్ 5: ధర్మపురి వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీని నియమిస్తూ ప్రభుత్వ కార్యదర్శి హనుమంతరావు ఉత్తర్వులు జారీ చేశారు. చైర్‌పర్సన్‌గా చిలుముల లావణ్య, వైస్ చైర్మన్‌గా సంగ నర్సింహులు, సభ్యులుగా గందం రాజయ్య, రఫీయొద్దీన్, గీతాంజలి, మేరుగు పరశురామ్, తోట రాజయ్య, ఎన్నం మధుకర్‌రెడ్డి, తాండ్ర అశోక్‌రావు, ఏనుగు జోగిరెడ్డి, రామడుగు రవి, కాశెట్టి రాజేశ్, గునిశెట్టి అంజయ్య, దైత శ్రీనివాస్, తిమ్మాపూర్ పీఏసీఎస్ చైర్మన్ సత్యనారాయణ, వ్యవసాయశాఖ ఏడీ రాంచందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

లబ్ధిదారుకు సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 5: జగిత్యాల నియోజకవర్గంలోని 14 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ. 3.22 లక్షల ఆర్థిక మంజూరైంది. కాగా, పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఎల్ల రాజన్న, బోనగిరి నారాయణ, జూపెల్లి శ్రీనివాస్, చెట్‌పెల్లి సుధాకర్, ములాసపు మహేశ్, రంగు మహేశ్, గాదె శ్రీనివాస్, అనిల్, సాగర్, మహిపాల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

కిరాణా దుకాణాల్లో